

దేశమంటే మట్టి కాదోయ్
దేశమంటే మనుషులోయ్
- గురజాడ వెంకట అప్పారావు

# జనస్వరం

అక్షరమే ఆయుధం ✍

www. Janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి :**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రికలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పబ్లిసిటీ కొరకు అడ్వర్టయిజ్మెంట్ జన్మదిన శుభాకాంక్షలతో పాటు మరియు ఇతర అన్ని రకముల కార్య క్రమాలతో వగైరా ప్రకటనలు ఇవ్వండి. మరిన్ని వివరములకు మా మెయిల్ ఐడి janaswaramnews@gmail.com ను సంప్రదించండి.

సంపుటి : 01 సంచిక : 43 ఎడిటర్ : నరేష్ సాకే ఈ - వారసంచిక ( 30-05-2021 ) పేజీలు : 5

/ janaswaramNEWS / 9642067900


## ప్రజారోగ్యం కోసం ప్రశ్నిస్తుంటే గృహ నిర్బంధం చేస్తారా ?

### - శ్రీ నాదెండ్ల మనోహర్ గారు



**న్యూస్ ( జనస్వరం ) :** కరోనా మహమ్మారి బారినపడినవారికి సకాలంలో ఆక్సిజన్ అందక, ఆసుపత్రుల్లో పడకలు లేక, వైద్య సదుపాయాలు కరవు అవ్వడం వల్ల ప్రజలు తీవ్ర భయాందోళనలకు లోనవుతున్నారు. ప్రజారోగ్యం కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నించి బాధ్యతను గుర్తు చేస్తుంటే పాలకులు వేధించే విధంగా వ్యవహరించడం అప్రజాస్వామికం. అమలాపురం అసెంబ్లీ జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ శెట్టిబత్తుల రాజబాబు గారు కోనసీమ ప్రాంత ప్రజల వైద్య ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, ఈ ప్రాంతంలోని చమురు సంస్థలు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి.ఎస్.ఆర్.)లో భాగంగా ఆక్సిజన్ ప్లాంట్లు, వైద్య వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ విధులను, చమురు సంస్థల సామాజిక బాధ్యతను ఆయన గుర్తు చేస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా... కోవిడ్ నిబంధనలకు అనుగుణంగా ఒక్కరే దీక్ష చేపట్టారు. ప్రజల పట్ల బాధ్యత ఉన్న పార్టీ జనసేన. అందుకు అనుగుణంగా శ్రీ రాజబాబు గారు రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు, చమురు సంస్థల అధికారులకు వినతి పత్రాలు ఇవ్వాలని ప్రయత్నిస్తే గృహ నిర్బంధంలో ఉంచారు. ఆయన ఇంట్లోనే దీక్ష చేపడితే గత నాలుగు రోజులుగా నిర్బంధించడం, ఆయన వాహనాన్ని సీజ్ చేయడం అప్రజాస్వామికం. ఈ చర్యలను జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. ఆయన చేస్తున్న డిమాండ్ ఎంతో న్యాయబద్ధమైనది. ప్రజా క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొనే కోవిడ్ నిబంధనలను పాటిస్తూ దీక్ష చేపట్టారు. తక్షణమే శ్రీ రాజబాబు గారిని గృహ నిర్బంధం నుంచి విడుదల చేసి, ఆయన వాహనాన్ని తిరిగి అప్పగించాలి. ఆయనేమీ అధికార పార్టీ నాయకుల్లా ర్యాలీలు తీయలేదని అధికారులు గుర్తుంచుకోవాలి. కోనసీమలో రోజుకు వెయ్యికిపైగా కరోనా కేసులు వస్తున్నాయి అని సమాచారం ఉంది. ఆ ప్రాంతంలో వైద్యపరంగా తగిన మౌలిక వసతులు కల్పించడం తక్షణ అవసరం. కోనసీమలో ఉన్న చమురు సంస్థలు ఓ.ఎన్.జి.సి., గెయిల్, కెయిర్న్ తమ సి.ఎస్.ఆర్. నిధులతో యుద్ధ ప్రాతిపదికన ఈ ప్రాంతంలో వైద్య వసతులను సమకూర్చాలి. ఈ అంశాన్ని జనసేన పార్టీ పక్షాన కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాం.

## కోనసీమలో ఆక్సిజన్ ప్లాంట్స్ ఏర్పాటు కోసం అమలాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ శెట్టిబత్తుల రాజబాబు గారు చేస్తున్న దీక్షను భగ్నం చేసిన పోలీసులు



**అమలాపురం ( జనస్వరం ) :** కోనసీమ ప్రాంతంలో వేలకోట్ల చమురు నిక్షేపాలు తరలించుకుపోతున్న ONGC, GAIL Carin energy కంపెనీలు కనీస భాధ్యతగా కోనసీమలోని 14 మండల కేంద్రాలలో ఆక్సిజన్ ప్లాంట్స్ పెట్టాలని ఈ ప్రాంత అభివృద్ధికి CSR ఫండ్స్ ఉపయోగించాలని ప్రధానమైన డిమాండ్ తో అమలాపురం నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జ్ మరియు గోదావరి పార్లమెంటరీ సంయుక్త కమిటీ జాయింట్ కన్వీనర్ శెట్టిబత్తుల రాజబాబు దీక్ష తలపెట్టారు. ఈ దీక్షను పోలీసులు భగ్నం చేసి హౌస్ అరెస్ట్ చేశారు. నిన్న సాయంత్రం నుండి పోలీసులు నోటీసులు ఇవ్వడం, ఇంటివద్ద హౌస్ అరెస్ట్ చేయడం వంటి పరిణామాల మధ్యన ఇంటివద్దనే దీక్షకు కూర్చోవడం జరిగింది. చమురు సంస్థల మెడలు వంచి ఈ ప్రాంతానికి న్యాయం చేయవలసిన రాజకీయ నాయకులు పోలీసులుపై వత్తిడి తెచ్చి కార్యక్రమాన్ని భగ్నం చేయడానికి ప్రయత్నం చేశారు. ఈ ఉద్యమం ఇంతటితో ఆగదని మన ప్రాంతానికి ఆక్సీజన్ ప్లాంట్ సాధించి కోనసీమ అభివృద్ధి చెందే వరకు పోరాటం కొనసాగుతుందని అన్నారు. చమురు సంస్థలకు కాపలా దారులుగా ఉన్న ప్రజాప్రతినిధుల వ్యవహారం చూస్తుంటే చమురు సంస్థలతో వీరికి లోపాయకారి ఒప్పందాలు ఉన్నట్లు అవగతం అవుతుంది. ( మిగతా 3 లో )

## వైసీపీ ఎమ్మెల్యే తమ్మినేని సీతారాం గారు తమ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన జనసేన నాయకులు పేడాడ రామ్మోహన్



**శ్రీకాకుళం ( జనస్వరం ) :** షుగర్ ఫ్యాక్టరీ విషయంలో చేతులెత్తేసిన వైసీపీ ఎమ్మెల్యే తమ్మినేని సీతారాం తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన ఆముదాలవలస జనసేన ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ గారు డిమాండ్ చేశారు. 2019 ఎన్నికల ప్రచారంలో భాగంగా తమ్మినేని సీతారాం మాట్లాడుతూ తనను ఎన్నుకుంటే, పదవి చేపట్టిన రెండేళ్ల లో మూతపడ్డ చక్కెర కర్మాగారాన్ని మరలా తెరిపిస్తానని, అలా చేయలేని యెడల గడువు అనంతరం తన పదవికి రాజీనామా చేసి శాశ్వతంగా రాజకీయాలకి దూరమవుతానని వాగ్దానం చేశారు. అయితే అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తయినప్పటికీ షుగర్ ఫ్యాక్టరీ విషయంలో ఎటువంటి ముందడుగు వేయకపోవడంతో అటు ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఈ విషయంపై స్పందించిన నియోజకవర్గ ఇంచార్జ్ పేడాడ రామ్మోహనరావు మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తూ నియోజకవర్గ అభివృద్ధికి అడ్డుపడుతున్నారని, మాట తప్పిన కారణంగా ఆయన చెప్పినట్లు తక్షణమే రాజీనామా చేసి శాశ్వతంగా రాజకీయాలకు దూరం కావాలని డిమాండ్ చేశారు.

## నెల్లూరులో నిరంతరాయంగా కరోనా బాధితులకు, నిరాశ్రయులకు ఆహార పొట్లాలు పంపిణీ



నెల్లూరు ( జనస్వరం ) : హోమ్ ఐసోలేషన్ లో ఉన్న పేషెంట్లకు ఇళ్ళకు, చికిత్స తీసుకుంటూ నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు కోవిడ్ పేషెంట్లు, అటెండర్లకు, దర్గా వద్ద పేదలకు మధ్యాహ్నం నుండి లాక్ డౌన్ కావటంతో జనసేన పార్టీ తరుపున ఆహార పొట్లాలు అందిస్తున్నారు. జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ గారు నెల్లూరు పార్లమెంటరీ ఇన్ చార్జ్ చెన్నారెడ్డి మనుక్రాంత్ గారి పిలుపుతో... కిషోర్ గునుకుల దుగ్గిశెట్టి సుజయ్ ల సౌజన్యంతో భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరిగింది. జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు జనసేవ కార్యక్రమం ద్వారా ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నామన్నారు. ఈ మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన అశోక్ గారికి ముందుండి నడిపిస్తున్న నా సోదరులు ప్రశాంత్ గౌడ్, వినయ్ గౌడ్, చిత్తూరు బాలాజీ, కోట బాలాజీ, హేమంత్ లకు అభినందనలు తెలిపారు.

## ప్రజల ప్రాణాలు కాపాడడంలో తమ వంతు బాధ్యత నిర్వర్తిస్తున్న పార్వతీపురం జనసేన నాయకులు



విజయనగరం ( జనస్వరం ) : ప్రజల ప్రాణాలు కాపాడడంలో తమ వంతు భాధ్యతగా పార్వతీపురం ప్రభుత్వ హాస్పిటల్ సూపరెండెంట్ Dr. B వాగ్దేవి మేడం గారికి రెండు ఆక్సిజెన్ సిలెండర్స్ జనసేన నాయకులు అందించారు. సిలెండర్స్ కు అక్సిజెన్ రీఫీల్ చెయ్యడానికి అయ్యే ఖర్చు కూడా పార్వతీపురం "జనసేన పార్టీ" భరిస్తుంది అని జనసేన నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక జనసేన నాయకులు, జనసైనికులు చందక అనీల్, గొర్లె చంటి, వగలపుడి నాని, గంగిరెడ్డి జగదీష్, భమిడిపాటి చైతన్య, రాజాన బాలు మరియు గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# సమాచార హక్కు చట్టం




**సమాచార హక్కు చట్టం :**

సాధారణంగా మనం ఏ ప్రభుత్వ కార్యాలయానికి వెళ్ళినా, మనకు కావల్సిన సమాచారం పొందుట అంతా సులభం కాదు. దాదాపు చాలా చోట్ల లంచం ఇచ్చుకోనిదే ఫైలు కదలని పరిస్థితి. అదే సామాన్యుడు ఏ కార్యాలయానికి వెళ్ళినా పనిచేయించుకోవటం, తనకు కావలసిన సమాచారాన్ని రాబట్టటం అయితే చాలా కష్టంతో కూడుకున్న పని. వీటన్నింటిని పరిగణలోనికి తీసుకొని, భారత ప్రభుత్వం 2005 లో సమాచారహక్కు చట్టాన్ని రూపోందించినది. ఇది ఒకవిధంగా చెప్పాలంటే, నిజంగా వినియోగదారుని చేతిలో రామబాణం లాంటిది. వినియోగదారులు అడిగిన సమాచారాన్ని ఇవ్వాల్సిందేనని నిర్దేశిస్తుంది. ఇది అవినీతిని అంతంచేసే ఒక ప్రక్రియకు నాంది. ప్రముఖ ఉద్యమకారిణి అరుణారాయ్ చెప్పినట్లు "ప్రభుత్వయంత్రాగం స్వచ్ఛందంగా ప్రజలకు సమాచారం అందించాలన్నదే సహచట్టం ప్రధానోద్దేశం".

అంతర్జాలలో జీవోల ప్రతులను ఈ వెబ్ నుంచి పొందవచ్చు. www.goir.ap.gov.in రాష్ట్ర ప్రభుత్వం - www.apic.gov.in అలాగే కేంద్ర ప్రభుత్వం అయితే www.cic.gov.in ఇది కేవలం కేంద్ర ప్రభ్యుత్వ కార్యాలయాలలో సమాచారం కోసమే. ఆఫీసులకు వెళ్ళలేనివాళ్ళు అంతర్జాలంలో సమాచారాన్ని వీటిద్వారా పొందవచ్చు. www.rtionline.gov.in దరఖాస్తుదారు ఏ కార్యాలయం నుంచైనా తనకవసరమైన సమాచారాన్ని 30 రోజులలోపు పొందవచ్చు. గడువులోగా సమాచారం రానియెడల ప్రజాసమాచార (P.I.O) అధికారికి రు.10/- రుసుం చెల్లించి దరఖాస్తు చేసి 30 రోజులలోపు సమాచారం పొందవచ్చు. ఫీజు కార్యాలయంలో చెల్లించి రశీదు పొందవచ్చు. లేదా పోస్టల్ ఆర్డర్ పోస్టాఫీసులో కొని జతపర్చాలి. నాన్ జుడీష్యల్ స్టాంప్ దరఖాస్తునకు అంటించాలి. నాన్ జుడీష్యల్ స్టాంప్ కేంద్రప్రభుత్వ కార్యాలయాలల్లో చెల్లదు. 30 రోజులలోపు సమాధానం రానియెడల రాష్ట్రసమాచార కమిషన్ కు దరఖాస్తు చేస్తూ తను ఇంతకుముందు సమర్పించిన దరఖాస్తు నకళ్ళను జతపరచవలెను. ప్రభుత్వం నుంచి లబ్ధి పొందుతున్న జాతీయ పార్టీలు కూడా ప్రభుత్వ సంస్థల్లాంటివేనని, సమాచార హక్కుచట్టం వాటికి కూడా వర్తిస్తుందని జాతీయ సమాచార కమిషన్ తీర్పుయిచ్చింది. కానీ దేశంలోని పార్టీలు దీని అమలుకు వ్యతిరేకిస్తున్నాయి. ఇది అమలుపర్చిననాడు దేశంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవు. అవినీతిని సమూలంగా నిర్మూలించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

**సమాచార హక్కు :**

ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల నుంచి సమాచారాన్ని అడిగి తీసుకునే అధికారమే సమాచార హక్కు (Right to Information). 12 అక్టోబర్ 2005 తేదీన ఈ సమాచార హక్కు చట్టం భారతదేశమంతటా అమలులోకి వచ్చింది. దీనిని ఉపయోగించుకొని, ప్రభుత్వ పనులపై సమచారాన్ని పొందవచ్చు. ఇంతకుముందు పార్లమెంటు, లేక విధాన సభ లేక విధాన పరిషత్ సభ్యులకు గల ఈ సౌకర్యాన్ని, ఈచట్టం ద్వారా ప్రజలందరికి కలిగింది, ప్రభుత్వ అధికారులు అడగకపోయినా వారంతట వారే విధి విధానాలు, ఉద్యోగుల బాధ్యతలు మొదలైన 16 అంశాల గురించి సమాచారం ఇవ్వాలి. దీని ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సహాయ పౌర సమాచార అధికారి, పౌర సమాచార అధికారి, అప్పిలేట్ అధికారుల పేర్లు, వారి ఫోన్ నెంబర్లను, ప్రజలకు కనిపించే విధంగా బోర్డుమీద స్పష్టంగా రాసి ఉంచాలి.

**సమాచారం :**

రికార్డులు, పత్రాలు, మెమోలు, ఈ మెయిల్లు, అభిప్రాయాలు, సలహాలు, పత్రికా ప్రకటనలు, సర్క్యులర్లు, ఉత్తర ప్రత్యుత్తరాలు, లాగ్ పుస్తకాలు, ఒప్పందాలు, నివేదికలు, నమూనాలు, తనిఖీ రికార్డులు మొదలైనవి. ఈ సమాచారం ఎలక్ట్రానిక్ రూపంలోనైనా వుండవచ్చు.

**ఉదాహరణకు :**

* రేషన్ డీలరు కార్డులు, అమ్మకాల వివరాలు
* ప్రాథమిక ఆరోగ్యకేంద్రము వార్షిక నిధులు, ఖర్చులు, లబ్దిదారుల వివరాలు
* ముఖ్యమంత్రి సహాయనిధి లబ్దిదారులు, వారికి అందిన సహాయం
* జిల్లా ప్రజా ప్రతినిధులు (ఎంపీ, ఎమ్మెల్యే) నియోజకవర్గ అభివృద్ధి నిధులు వినియోగపు వివరాలు
* ఎన్నికల కమిషనర్ కార్యాలయం నుండి వివరాలు
* ప్రభుత్వ ఉద్యోగుల ఆస్తుల వివరాలు.. మొదలగునవి

ఏ ప్రభుత్వ యంత్రాంగము వద్దనున్న సమాచారమునైనను సేకరించుకొనే హక్కును సమాచార హక్కు చట్టము 2005 కల్పించుచున్నది. అంటే, సదరు సమాచారమును కలిగిన పనులు, పత్రాలు, రికార్డులు తనిఖీ చేసేందుకు, వాటి యొక్క నోట్సు తీసుకొనేందుకు, ధృవీకృతప్రతులుపొందేందుకు, ఏదైనాపదార్ధము యొక్క ధృవీకృత నమూనాలు పొందేందుకు, కంప్యూటర్ లేదా ఏదైనా పరికరములో నిక్షిప్తము చేయబడిన సమాచారమును డిస్కెట్లు, ఫ్లాపీలు, టేపులు, వీడియో కేసెట్లు లేదా ఏ ఇతర ఎలక్ట్రానిక్ రూపములో గాని లేదా వాటి ప్రింట్లు గాని పొందేందుకు లేదా సమాచారమును సేకరించుకొనే హక్కును సమాచార హక్కు చట్టము అందుబాటులోకి తెచ్చినది.

**అన్వయింపులు :**

ప్రభుత్వం, న్యాయ, శాసన వ్యవస్థల సంస్థలు, ప్రభుత్వం ఇచ్చే పాక్షిక నిధులతో నడిచే సంస్థలు పౌరులు కోరిన సమాచారాన్ని ఇవ్వాలి. అంటే జిల్లాపరిషత్ లు, పురపాలక సంఘాలు, గ్రామపంచాయితీలు, కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్, ఇతర రెవిన్యూ అధికార కార్యాలయాలు, విద్యాశాఖ, పౌరసరఫరాల శాఖ, విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ బ్యాంకులు, సంస్థలు మొదలైనవన్నింటికి ఈ చట్టం అన్వయిస్తుంది. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన భద్రతా లేక గూఢచార సంస్థలకి మినహాయింపు వుంది. అయితే, అవినీతి ఆరోపణలు మరియు మానవ హక్కుల అతిక్రమణలకు సంబంధించిన సమాచార విడుదల సందర్భములో ఈ మినహాయింపు వర్తించదు. ఈచట్టము క్రింద కొన్ని నియమాల క్రింద సమాచారమును ఇచ్చేందుకు మినహాయింపు ఉన్నది. అయితే, వాటిలో బహుళ ప్రజా ప్రయోజనము దృష్ట్యా సమాచారము ఇచ్చేందుకు కూడా అవకాశము ఉన్నది.

**పద్ధతి :**

సమాచారం అవసరమైన వారు, సంబందిత కార్యాలయం ప్రజా సమాచార లేక సహాయ ప్రజా సమాచార అధికారులకు దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు తెల్ల కాగితంపై రాస్తే చాలు. వ్రాయటం తెలియకపోయినా సమాచారము సక్రమముగా కోరే అవగాహన లేకపోయినా సంబంధిత పౌర సమాచార అధికారి వారు తగిన సహాయము/ ఏర్పాటు చేస్తారు. తెల్లకార్డున్న పేదలకు, గ్రామస్థాయి సంస్థల్లో అడిగే సమాచారానికీ దరఖాస్తు రుసుము లేదు. మండల స్థాయిలో రూ. అయిదు, జిల్లా స్థాయిలో రూ.పదికి మించి రుసుము వసూలు చేయరాదు. అడిగిన సమాచారం ఇవ్వడానికి అయ్యే ఖర్చు మాత్రం దరఖాస్తుదారు నుంచి వసూలు చేయవచ్చు. అడిగిన తరువాత నెల(గరిష్టం 30) రోజులు దాటితే, ఎంతటి సమాచారమైనా ఉచితంగా ఇవ్వాలి. దరఖాస్తు స్వీకరణ రసీదు తీసుకోవాలి. ఆ తేదినుండి 30 రోజులలోగా సమాచారాన్ని ఇవ్వాలి. ఇవ్వలేకపోతే లేక తిరస్కరించినట్లయితే దానికి కారణాలను తెలపాలి. ఏ సమాచారము ఇవ్వకుండా దరఖాస్తుకు ప్రతిస్పందించకుండా ఉంటే 30 రోజులు ముగిసిన తరువాత ఆ దరఖాస్తును తిరస్కరించినట్లుగా భావించబడును. అంతకుముందు, సమాచార ప్రతిని అందజేయటానికి అయ్యే ఖర్చు చెల్లింపమని దరఖాస్తుదారుని కోరవచ్చు. అటువంటప్పుడు, దరఖాస్తు దారుడు డబ్బు చెల్లించటానికి అవసరమైన, తీసుకొన్న సమయాన్ని గడువునుండి మినహాయిస్తారు. తిరస్కరించిన లేదా ప్రతిస్పందించని దరఖాస్తు విషయములో లేదా ఇచ్చిన సమాచారములో లోపాలు, వాస్తవ విరుద్దాలు లేదా తప్పులు ఉన్నవని భావించేటట్లయితె దరఖాస్తుదారు సంబంధిత అప్పిల్లేట్ అధికారి వారికి అప్పటికి సమాచారము సక్రమముగా లేదా అసలు అందకపోతే సంబంధిత సమాచార కమీషన్ వారికి విహిత రీతిన అప్పీలు చేసుకొవచ్చు.

ఈ దిగువ సందర్భములలో ఏ వ్యక్తి అయిననూ సంబంధిత కేంద్ర సమాచార కమిషన్/రాష్ట్ర సమాచార కమిషన్ వారికి నేరుగా పిర్యాదు చేయవచ్చు:

ఏదేని ప్రభుత్వ యంత్రాంగములో సమాచారము కొరకు దరఖాస్తు సమర్పించేందుకు గాని అప్పీలు స్వీకరించేందుకు గాని సంబంధిత పౌర సమాచార అధికారి లేదా సహాయ పౌర సమాచార అధికారి లేదా అప్పిల్లేట్ అధికారి వారిని నియమించలేదను లేదా ఖాళీగా ఉందను కారణముపై స్వీకరించుటకు తిరస్కరించిన దరఖాస్తు విషయములో సమాచారము ఇచ్చేందుకు చెల్లించకోరిన ఫీజు అసంబద్ధముగా ఉన్నదని భావించినట్లయితే సమాచారము కోరుచూ నేరుగా సంబంధిత కేంద్ర సమాచార కమిషన్/రాష్ట్ర సమాచార కమిషన్ వారికి దరఖాస్తు చేయరాదు.

సహ చట్టం వివరణలు సమాచారం ఇచ్చేందుకు చట్టంలో నిర్దేశించిన రుసుం మినహా ఇతరత్రా ఎలాంటి అదనపు ఫీజు దరఖాస్తుదారుల నుంచి వసూలు చేయకూడదని సమాచార ప్రధాన కమిషనర్ తేల్చి చెప్పారు. సాధారణంగా దరఖాస్తు రుసుం 10 రూపాయలు వసూలు చేయాలి. ఇది కాక ముద్రణ రూపంలో సమాచారాన్ని ఇస్తే ప్రతి పేజీకి 2 రూపాయలు చొప్పున ఫోటోస్టాట్ ఖర్చుల్ని కూడా వసూలు చేయవచ్చు. కొన్ని ప్రత్యేక కేసుల్లో మాత్రం దీనికి మినహాయింపు ఉంటుందని సమాచార కమిషనర్ పేర్కొన్నారు. ప్రత్యేకంగా పుస్తకాలు, మ్యాప్‌లు, ప్లాన్లు, డాక్యుమెంట్లు సమకూరిస్తే ఇందుకు సంబంధించిన రుసుంను దరఖాస్తుదారుడి నుంచి వసూలు చేయవచ్చు. అలాగే సమాచారాన్ని తపాలా ద్వారా పంపితే అందుకయ్యే ఖర్చుల్ని కూడా దరఖాస్తుదారుడే చెల్లించాల్సి ఉంటుంది.

ప్రభుత్వాధికారులు, ఉద్యోగుల ఆస్తి పాస్తుల వివరాలు సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తుదారులకు తప్పనిసరిగా ఇవ్వాలి.

**( నోట్ : మిగతా జనస్వరం వెబ్సైట్ నందు చదవగలరు )**

#Written By
కొన్నిపాటి రవి
ట్విట్టర్ ఐడి : @KPR_ఇండియా

### దీక్షను భగ్నం చేసిన పోలీసులు

( మొదటి పేజీ తరువాయి )

ఆక్సీజన్ ప్లాంట్స్ వల్ల కోవిడ్ విపత్కర పరిస్థితుల్లోనే కాక భవిష్యత్లో కూడా ఈ ప్రాంతానికి అవసరం ఉంటుంది. ఈ మాత్రం కనీస పరిజ్ఞానం ప్రజాప్రతినిధులకు ఎందుకు లేదు? ఈ సంస్థల నిర్వహణం వల్ల గతంలో ఎన్నో ప్రాణాలు అగ్నికి ఆహుతి అయ్యాయి. అదే విధంగా వీరి భారీ వాహనాల వల్ల ఎంతో మంది దుర్మరణం చెందిన విషయం విదితమే. ఇంత తెలిసి ఈ సంస్థలపై ఈ ప్రాంత అభివృద్ధికి వత్తిడి తేకపోవడం ప్రజా ప్రతినిధులది ముమ్మాటికీ తప్పే. జనసేనపార్టీ ఆధ్వర్యంలో ఆక్సీజన్ ప్లాంట్స్ ఏర్పాటు చేయాలని, కోనసీమ అభివృద్ధికి CSR ఫండ్స్ పూర్తిస్థాయిలో ఉపయోగించాలని అనే డిమాండ్ తో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తాం అని రాజబాబు గారు అన్నారు.

## HPCL లో ఇండస్ట్రియల్ సేఫ్టీ ఆడిట్ జరిగి తీరాలి, లేనిచో ప్లాంట్ విస్తరణ నిలిపివేయాలి : జనసేన నాయకులు ధర్మేంద్ర




విశాఖపట్నం ( జనస్వరం ) : విశాఖ అంటే పరిశ్రమలకు పెట్టింది పేరు. విశాఖ HPCL లో జరిగిన అగ్నిప్రమాదం మన అందరికీ తెలిసిందే. ఒక ఏడాది కాలంలోనే అనేక భయంకరమైన ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. LG పోలిమర్స్ కానీయండి, పరావాడ సెజ్ కానీయండి, ఈరోజు HPCL. ప్రతి కంపెనీలో సేఫ్టీ ఆడిట్స్ పెట్టాలి అని జనసేన పార్టీ పలుమార్లు విన్నవించుకున్నా సరే పాటించే పరిస్థితి లేదు. దీని మూలంగా రోజు ఏదోక ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని విశాఖ పశ్చిమ జనసేన నాయకులు ధర్మేంద్ర గారు ధ్వజమెత్తారు. ప్రభుత్వానికి అప్పట్లోనే జనసేన పార్టీ తరుపున సేఫ్టీ ఆడిట్ జరిపించాలని కోరామని, అలా ప్రభుత్వం సేఫ్టీ ఆడిట్ను విశాఖలో ఉన్న పరిశ్రమల్లో జరిపించి ఉంటే ఈ స్థితి వచ్చేది కాదని అన్నారు. ప్రమాదం జరగ్గానే బాధితులకు కొంత మేర డబ్బులు పరిహారం అందించి చేతులు దులుపుకుంటున్నారని అన్నారు. అలాగే జరిగిన ప్రమాదాన్ని తీవ్రంగా ఖండిస్తూ జనసేన పార్టీ తరుపున HPCL మేనేజ్మెంట్ కి మా డిమాండ్స్ తెలియజేయడం జరిగిందని అన్నారు. తక్షణమే HPCL లో సేఫ్టీ ఆడిట్ జరిపించి, ప్లాంట్ విస్తరణకు వెళ్తున్న యాజమాన్యం గ్రీన్ బెల్ట్ ఎంత ఉందో ఇండస్ట్రియల్ బెల్ట్ ప్రజలకు తెలియజేయాలన్నారు. గతంలో ఎల్జీ పాలిమర్స్ బాధితులకు ఇస్తామన్న పరిహారం కూడా ఇంతవరకూ అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు నిర్లక్ష్యాన్ని వీడి పర్యావరణ రక్షణ కోసం, ప్రజల రక్షణ కోసం పరిశ్రమల సేఫ్టీ ఆడిట్ జరిపించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిచో జనసేన పార్టీ తరుపున పోరాటానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంజునాథ్, శ్రీకాంత్, మనోహర్, గౌతమ్, సంతోష్, నగేష్, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కుటుంబానికి చేయూతనిచ్చిన జనసేన నాయకులు యడ్లపల్లి రామ్ సుధీర్



కృష్ణా ( జనస్వరం ) : వైసీపీ ప్రభుత్వంలో చేనేతలకు చేయూత కరువయ్యిందని పెడన నియోజకవర్గ నాయకులు, జనసేన పార్టీ నాయకులు శ్రీ యడ్లపల్లి రామ్ సుధీర్ ఆరోపించారు. కుటుంబానికి కరోనా వ్యాధి సోకితే కనీసం భరోసా ఇచ్చే యంత్రాంగం కూడా పెడన నియోజకవర్గంలో కరువయ్యిందన్నారు. గురువారం కరోనా సోకిందని మనస్థాపంతో ఆత్మహత్యకు పాల్పడిన చేనేత కళాకారుడు శ్రీ లీలాప్రసాద్, శ్రీమతి భారతీల కుటుంబ సభ్యులను రామ్ సుధీర్ పరామర్శించారు. తల్లిదండ్రుల మరణంతో అనాథలైన చిన్నారులను పలుకరించారు. తక్షణ సాయంగా ఆ కుటుంబానికి రూ. 25 వేల ఆర్థిక సాయం అందించారు. అనంతరం శ్రీ రామ్ సుధీర్ మాట్లాడుతూ.. పెడన నియోజకవర్గంలో కరోనా నివారణ చర్యలు దారుణంగా ఉన్నాయి. బాధితులు ఎంతటి దయనీయ పరిస్థితుల్లో వ్యాధితో పోరాడుతున్నారు అన్న దానికి శ్రీ లీలాప్రసాద్ దంపతుల ఆత్మహత్యే నిదర్శనం. ప్రజలు చనిపోతుంటే ఎమ్మెల్యే చోద్యం చూస్తున్నారు. ఎమ్మెల్యేలంతా తమ నియోజకవర్గాల్లో కోవిడ్ సెంటర్ల ఏర్పాటుకు పోటీ పడుతుంటే శ్రీ జోగి రమేష్ గారికి మాత్రం ప్రజల వెతలు అస్సలు పట్టడం లేదు. పెడన నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన కలంకారీ చేనేత కళాకారులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు. కరోనా మహమ్మారి వారి జీవితాలను ఛిద్రం చేసేసింది. తయారు చేసిన వస్త్రాలు అమ్ముకునే పరిస్థితులు లేక ఎన్నో కుటుంబాలు పూటగడవని స్థితిలో ఉన్నాయి. వీటికి తోడు ఎప్పటిలాగే వేసవిలో నీటి లభ్యత సమస్య. ఇప్పటికే చాలా కుటుంబాలు మగ్గాలు పక్కన పెట్టేశాయి. ఈ ప్రభుత్వ విధానాల దెబ్బకి కలంకారీ కళ ఉనికిని కోల్పోయే పరిస్థితులు తలెత్తాయి. కరోనా కష్టకాలంలో చేనేత కళాకారులకు ప్రత్యేక భృతి ఇవ్వాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. శ్రీ లీలాప్రసాద్ కుటుంబానికి జనసేన పార్టీ తరఫున అన్ని రకాలుగా అండగా నిలుస్తాం. భవిష్యత్తులో మరింత సాయం చేస్తాం. పిల్లల చదువులకు కూడా సాయం చేస్తాం. కరోనా సోకిన వారు ధైర్యంగా వ్యాధిని ఎదుర్కోండి. ఇలాంటి నిర్ణయాల వల్ల కుటుంబాలు రోడ్డున పడతాయి. ఏ ఒక్కరూ కూడా మనోధైర్యం కోల్పోవద్దు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పడవల మోహన్ త్రినాథ్ గారు,, అంజిబాబు, పవన్ మరియు పోలవరం గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కరోనా నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, సలహాలు సూచించిన జగ్గంపేట జనసేన నాయకులు పాతంశెట్టి సూర్య చంద్ర



తూర్పు గోదావరి ( జనస్వరం ) : రాష్ట్రంలో కరోనా కేసులు రోజురోజుకి పెరుగుతున్నాయని, వాటి మీద చర్యలు మాత్రం శూన్యం అని జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పాతంశెట్టి సూర్యచంద్ర గారు పత్రికా ముఖంగా ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి కొన్ని సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ఆశా వర్కర్లు, ఏఎన్ఎం ల పాత్ర చాలా ముఖ్యమైనది. అయితే వీరి దగ్గర అవసరమైన పల్స్ మీటర్, థర్మల్ మీటర్ లేకపోవడం వలన చాలా ఇబ్బందులు పడుతున్నట్టు మా దృష్టికి వచ్చింది. ఈ కరోనా కిట్లు వారి దగ్గర లేకపోవడం వలన మరింత సమయం వృథా అవ్వడమే కాకుండా, ఈ లోపు మరింత వ్యాప్తి చెందుతోంది. ఒకవేళ బయట కొందామంటే బ్లాక్ మార్కెట్ దందా దారుణంగా నడుస్తోందన్నారు. అలాగే డాక్టర్లకు, పోలీసులకు, ఫ్రంట్ లైన్ వారియర్స్ కు అవసరమైన కరోనా కిట్లు అందించకుండా కరోనా పై యుద్ధం చేయమనడం హాస్యాస్పదం అని అన్నారు. వీరు కూడా ప్రభుత్వాన్ని ప్రశ్నించలేకపోతున్నారు. అందుకు గల కారణం గతంలో మీరు ప్రశ్నించిన వారిని ఇబ్బందులు పెట్టిన సంగతి తెలిసిందే. ప్రభుత్వం ఫీవర్ సర్వే వాలంటీర్ల ద్వారా చేయిస్తోందని అబద్ధపు బూటకపు నాటకం ఆడుతోంది. వాలంటీర్లకు ఇప్పటి వరకూ థర్మల్ స్క్రీన్లు ఇచ్చింది లేదు. అలాంటప్పుడు వారు ఫీవర్ సర్వే ఎలా చేస్తారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే బెడ్స్, ఆక్సిజన్ అందుబాటులో లేదట, ప్రయివేట్ ఆసుపత్రికి వెళ్తే లక్షలు ధారపోయాలాట అనే వార్తలతో భయభ్రాంతులకి గురవుతున్నారు. కావున ప్రభుత్వం ప్రజలకు అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రతి సచివాలయంలో కూడా ప్రభుత్వ స్కూళ్లను క్వారంటైన్ సెంటర్ లాగా ఏర్పాటు చేయాలని, 30 బెడ్లు ఏర్పాటు చేయాలని, అలాగే ప్రతి గ్రామానికి 5 నుండి 10 ఆక్సిజన్ సిలెండర్లు కల్పిస్తే ప్రజలు కూడా కాస్తా ధైర్యంగా ఉంటారు. జనసేన పార్టీ తరుపున ప్రతి గ్రామంలో కూడా క్వారంటైన్ సెంటర్లు ఏర్పాటు చేసి, సరైన వసతులు కల్పించాలని కోరారు. గ్రామాల్లో ఏఎన్ఎం ల సేవలు ఈ సమయంలో చాలా అవసరమైనవి అని వారి సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరారు. సీయం గారు కూడా ప్రజాక్షేత్రంలోకి వచ్చి సమస్యలు ఎలా ఉన్నాయో, ప్రజల ఆవేదనని గుర్తించాలని కోరారు.

## ఉచితంగా అందుతున్న ఆనందయ్య గారి ఆయుర్వేద మందుని బ్లాక్ మార్కెట్ చేసిన వైసీపీ నేతలు : కేతం రెడ్డి వినోద్ రెడ్డి



నెల్లూరు ( జనస్వరం ) : నేడు దేశవ్యాప్తంగా ప్రజలు నెల్లూరు జిల్లా కృష్ణపట్నం ఆనందయ్య గారి ఆయుర్వేద మందు పైన ఆశలు పెట్టుకుని ఉంటే ఆ సంబంధిత సంస్థల చేత త్వరితగతిన అనుమతులు అయినా ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని పంపిణీ జరిపించాలి లేదా దీన్ని ఓ నాటు మందుగా అయినా పరిగణించి పంపిణీ బాధ్యత ఆనందయ్య గారికే వదిలేయాలి. ఓ ప్రక్క రాష్ట్ర ఆయుష్ సంస్థ ఈ మందు వల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేవు అని ప్రకటించినా రాష్ట్ర ప్రభుత్వం ఈ మందు పంపిణీ కాకుండా అడ్డుకోవడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో తెలియట్లేదు. ఇదిలా ఉండగా ప్రజలు అత్యంత ఆందోళనకరంగా ఉన్న ఈ సమయంలో పేదలకు అందాల్సిన ఆ వైద్యాన్ని అందనివ్వకుండా అధికార వైసీపీ లోని కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు ఆనందయ్య గారి మందుని నెల్లూరు సిటీ లోని ఆర్.ఆర్ క్యాటరింగ్ లో తయారు చేపించుకుని బకెట్లకు బకెట్లు తీసుకుపోతున్న వైనం దారుణం. ఒక మహోన్నత ఆశయంతో పేదలందరికీ ఉచితంగా ఆనందయ్యగారు ఇస్తున్న మందుని ఇలా తయారు చేయిస్తూ బ్లాక్ మార్కెట్ లో కాసులకు కక్కుర్తి పడి అమ్ముకుంటున్నారు. ఈ దుర్మార్గ చర్యలను జనసేన పార్టీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నాను అని నెల్లూరు సిటీ జనసేన ఇంచార్జ్, జనసేన నాయకులు కేతం రెడ్డి వినోద్ రెడ్డి గారు అన్నారు.

## హిందూపురం నియోజకవర్గం, కొండూరు గ్రామంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన జనసైనికులు



హిందూపురం ( జనస్వరం ) : హిందూపురం నియోజకవర్గం, లేపాక్షి మండలంలోని కొండూరు గ్రామంలో జనసేనపార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో హిందూపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఆకుల ఉమేష్ గారి సూచన మేరకు లేపాక్షి మండల నాయకులు లోకేష్ , నరేష్ గారి ఆధ్వర్యంలో 150 కుటుంబాలకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో కూరగాయలు మరియు నిత్యావసర సరుకులు అందించడం జరిగింది. జనసైనికులు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్ళేప్పుడు డబుల్ మాస్కులు ధరించాలని, ఇటువంటి తరుణంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అనవసరంగా పనిలేకుండా బయట తిరగరాదని, అన్నారు.

## రైతులకు గిట్టుబాటు ధర కల్పించండి : మైలవరం జనసేన ఇంచార్జ్ అక్కల గాంధీ రామ్మోహన్ రావు




కృష్ణా (జనస్వరం) : మైలవరం నియోజకవర్గం అన్నదాత రోడ్డు పాలు అయ్యారని జనసేన నాయకులు, మైలవరం ఇంచార్జ్ అక్కల గాంధీ రామ్మోహన్ రావు గారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్లక్ష్యం మైలవరం నియోజకవర్గంలో రైతులు పండించిన వరి ధాన్యం అకాల వర్షంకు నీటమునిగి లబో దిబో మంటున్నారు. అని మైలవరం జనసేన ఇంచార్జ్ అక్కల రామ మోహన రావు (గాంధి) అన్నారు. గత ఏప్రిల్ నెల నుండి రబి సీజన్ కు సంబందించిన ధాన్యం కొనుగోలు చేయటం ఆలస్యం అవటం, మే 27 వ తారీకు రోహిణి కార్తె వచ్చినప్పటికి ధాన్యం కొనుగోలు చేయకపోవటం వలన ఈరోజు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షం కారణంగా మైలవరం, పూలురు, చంద్ర గుడెమ్, ఓబులాపురం, నాగులూరు, రేడీ గూడెం, కొనపరాజు పర్వ యార్డ్, జి. కొందూరు, వెలగలేరు, కవులూరు, కొండపల్లి, గుంటుపల్లి, గొల్లపూడిలో ధాన్యం తడిసి అమ్మకానికి పనికి రాకుండా పోయింది. మిల్లర్లు దోపిడీ ఎక్కువగా వుంది. ప్రభుత్వం నిర్ణయించిన రేటు 1400 రూపాయలకి బదులు 800, 900 రూపాయలు అడుగుతున్నారు. గతంలో బస్తాకి 2 కిలోలు తరుగు కింద తీసెవారు ఇపుడు 8, 10 కేజీలు తరుగు అడుగుతున్నారు. దీనివల్ల ఎకరానికి రూ. 16,000 వేలు రైతునష్ట పోవటం జరుగుతుంది. ప్రభుత్వం తక్షణమే తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలి. మిల్లర్లు దోపిడీ నుండి రైతులను కాపాడాలి రైతులకు గిటు బాటు ధర ఈపించాలి. దీనిపై స్థానిక శాసన సభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ గారు 20 రోజులు క్రితం 2 రోజుల్లో ధాన్యం కొనుగోలు చేస్తాం అని చెప్పి ఇప్పటి వరకు ఎందుకు కొనుగోలు చేయలేదు రైతులకు సమాధానం చెప్పాలని అలాగే పౌర శాఖ మంత్రి కొడాలి నాని గారు వ్యవసాయ శాఖ మంత్రి కన్నబాబు గారు సమాధానం చెప్పాలన్నారు. జనసేనపార్టీ తరుపున అక్కల గాంధీ గారు డిమాండ్ చేశారు.

## వ్యాక్సిన్ అందరికి పూర్తి స్థాయిలో అందజేయాలి? : బాపట్ల జనసేన వీరమహిళ గుంటుపల్లి తులసి కుమారి



గుంటూరు (జనస్వరం) : బాపట్ల నియోజకవర్గ జనసేన వీరమహిళ గుంటుపల్లి తులసి కుమారి గారు మాట్లాడుతూ ప్రజలకు 45 సంవత్సరాలు నిండిన వారికి కోవిడ్ వ్యాక్సిన్ వేసే ప్రక్రియ లో అతి తక్కువ మందికి వ్యాక్సిన్ లు వేయడం జరుగుతుందని, అదికారపార్టీ పార్టీ వారికి మాత్రమే ముందుగా ప్రాధాన్యత ఇస్తున్నారని, అక్కడ అధికారపార్టీ నాయకులను సంప్రదించి వారిని బ్రతిమాలికుంటేనే తప్ప వ్యాక్సిన్ వేయడం లేదని, దానికి ఒక చిన్న ఉదాహరణ నిన్న బాపట్ల మున్సిపల్ హై స్కూల్ లో జరిగిన సంఘటన. ఈ ప్రజాస్వామ్య దేశంలో ఎలక్షన్ల వరకు మాత్రమే పార్టీల మద్య పోటీలుంటాయి. ఎలక్షన్ తరువాత పార్టీలతో సంబంధం లేకుండా ప్రభుత్వం అందరిని సమానంగా చూడాలి. అందరినీ ఒకే దృష్టితో చూసి వ్యాక్సిన్ సరఫరా చేయాలని, అంతేకాకుండా తక్కువ మందికి వ్యాక్సిన్ అందచేయడం వలన పరిస్థితి మన అదుపులో ఉండదు కాబట్టి వీలైనంత ఎక్కువ మందికి వ్యాక్సిన్ సరఫరా చేయాలని, వ్యాక్సిన్ సరఫరాలో ఎటువంటి స్వార్థపూరిత రాజకీయాలు చేయరాదని ఈ ప్రభుత్వాన్ని జనసేన పార్టీ తరపున హెచ్చరించడం జరుగుతుంది. ఫ్రంట్ లైన్ వారియర్స్ కు అవసరమైన కరోనా కిట్లు అందించకుండా కరోనా పై యుద్ధం చేయమనడం హాస్యాస్పదంగా ఉంది. ప్రభుత్వం ఫీవర్ సర్వే వాలంటీర్ల ద్వారా చేయిస్తోందని అబద్ధపు బూటకపు నాటకం ఆడుతోంది. వాలంటీర్లకు ఇప్పటి వరకూ థర్మల్ స్క్రీన్లు ఇచ్చింది లేదు. అలాంటప్పుడు వారు ఫీవర్ సర్వే ఎలా చేస్తారని ధ్వజమెత్తారు. కరోనా వచ్చిన వారిలో సగం మంది భయభ్రాంతులకు గురవుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే బెడ్స్, ఆక్సిజన్ అందుబాటులో లేదట, ప్రయివేట్ ఆసుపత్రికి వెళ్తే లక్షలు ధారపోయాలాట అనే వార్తలతో భయభ్రాంతులకి గురవుతున్నారు. కావున ప్రభుత్వం ప్రజలకు అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. జనసేన పార్టీ తరుపున ప్రతి గ్రామంలో కూడా క్వారంటైన్ సెంటర్లు ఏర్పాటు చేసి, సరైన వసతులు కల్పించాలని కోరుతున్నాము. గ్రామాల్లో ఏఎన్ఎం ల సేవలు ఈ సమయంలో చాలా అవసరమైనవి అని వారి సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతున్నాము.

## విశాఖలో వరుస ప్రమాదాలు, పట్టించుకోని ప్రభుత్వం : జనసేన నాయకులు పీలా రామకృష్ణ




విశాఖపట్నం ( జనస్వరం ) : విశాఖ జిల్లా పశ్చిమ నియజకవర్గ పారిశ్రామిక ప్రాంతం HPCL CDU-3 UNIT లో ఫైర్ బ్లాస్ట్ జరగడం బాధాకరమని జనసేన నాయకులు పీలా రామకృష్ణ గారు ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటన స్థలానికి చేరుకొని అక్కడి పరిస్థితులు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ యాజమాన్యంతో మాట్లాడి తగు జాగ్రత్తలు పాటించాలని వాళ్లకు సూచిస్తామని చెప్పారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. కిందటి సంవత్సరం ఇదే నెలలో ఎల్జి పాలిమర్స్, తర్వాత షిప్ యార్డు లో క్రేన్ యాక్సిడెంట్, ఇపుడు HPCL బ్లాస్ట్ ఇలా అనుకోని ప్రమాదాలు విశాఖలో జరగడం బాధాకరం అన్నారు. గతంలో జనసేన పార్టీ తరుపున అన్నీ పరిశ్రమల్లో సేఫ్టీ ఆడిట్ జరిపించాలని కోరామన్నారు. ఇప్పటి వరకూ అలాంటి పనులు ఏవి జరగలేదని అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకొని సేఫ్టీ ఆడిట్ ప్రతి పరిశ్రమలో జరిపించాలని కోరారు.

## చెముడుగుంట పంచాయితిలో గ్రామాన్ని శానిటైజేషన్ చేసిన జనసైనికులు



నెల్లూరు ( జనస్వరం ) : చెముడుగుంట గ్రామపంచాయతీ నందు జనసేన పార్టీ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్యక్రమం చేపట్టడం జరిగింది. గ్రామాలలో ఎన్నికలలో గెలిచిన అభ్యర్థులు ఎవరైతే ఉన్నారో వాళ్ళందరూ కూడా గ్రామాలలో ఈ కరోనా మహమ్మారి నుంచి కాపాడుకునే దిశగా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని కోరుతున్నాం అని అన్నారు. జనసేన పార్టీ తరపున గెలిస్తేనే పని చేస్తాం లేకపోతే పట్టించుకోము అనే విధానం అయితే జనసేనపార్టీది కాదు. ప్రజల బాగోగులే లక్ష్యంగా పని చేసే పార్టీ జనసేన పార్టీ మాత్రమే అని అన్నారు. జనసైనికులు మాట్లాడుతూ పరిస్థితుల్లో బయటకు వచ్చేటప్పుడు డబుల్ మాస్కులు ధరించాలని, ఇటువంటి తరుణంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అనవసరంగా పనిలేకుండా బయట తిరగరాదని, ఎప్పటికప్పుడు చేతులను శుభ్రపరుచుకోవాలని, ఇటువంటి సమయంలో ప్రభుత్వం ప్రకటించిన సమయాల్లోనే బయటకు జాగ్రత్తలు తీసుకొని వెళ్ళిరావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు శ్రీనివాసులు, సతీష్, అవినాష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య దివ్యాంగుల ఆశ్రమంకు 2 నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు అందించిన నెల్లూరు జనసైనికులు



నెల్లూరు ( జనస్వరం ) : హోమ్ ఐసోలేషన్ లో ఉన్న పేషెంట్లకు ఇళ్ళకు, చికిత్స తీసుకుంటూ నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు కోవిడ్ పేషెంట్లు, అటెండర్లకు, దర్గా వద్ద పేదలకు మధ్యాహ్నం నుండి లాక్ డౌన్ కావటంతో జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ గారు నెల్లూరు పార్లమెంటరీ ఇన్ చార్జ్ చెన్నారెడ్డి మనుక్రాంత్ గారి పిలుపుతో... కిషోర్ గునుకుల దుగ్గిశెట్టి సుజయ్ ల సౌజన్యంతో భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతోంది. 12వ రోజు జనసేవ కార్యక్రమం ద్వారా కారుణ్య దివ్యాంగుల ఆశ్రమంకి రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు గునుకుల కిషోర్ కృషి సేవా సమితి తరపున జరిగినది.. గత 11రోజులుగా జరుగుతున్న ఆహార పంపిణీ లో రెండు రోజులుగా నిత్యావసరాల లేక ఆశ్రమ సభ్యుల ఆహారం కొరకు వస్తున్న సభ్యుడు వెంకట్ ద్వారా తెలుసుకొని వారికి అందజేయడం జరిగింది.

## ఆరోగ్య సిబ్బంది, పారిశుధ్య సిబ్బందికి కరోనా కిట్లు అందించి మాకినీడి యువసేన – జనసేన



తూర్పు గోదావరి ( జనస్వరం ) : వన్నెపూడి గ్రామంలో కరోనా రెండవ ఉధృతిలో కూడా వారి ప్రాణాలు సైతం లెక్క చేయకుండా పారిశుధ్య సిబ్బంది ప్రజల కోసం వారి బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తున్నారు గ్రామాలని శుభ్రంగా ఉంచుతూ అలాగే ఆరోగ్య సిబ్బంది ధైర్యంగా కోవిడ్ రోగులకు కరోనా తగ్గేవరకూ వారికి వైద్యం చేస్తూ మానసిక ధైర్యం చెప్తూ కరోనాను అంతం చేయడంలో తమ బాధ్యతను నిర్వర్తిస్తున్నారు. పారిశుధ్య, ఆరోగ్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుతూ వారి ఆరోగ్య రక్షణకై మాస్క్, గ్లౌజు, సానిటైజర్, సహాయంగా వన్నెపూడి మాకినీడి శేషుకుమారి యువసేన వారు అందించారు.

## సోమశిల ప్రాజెక్టును గాలికి వదిలేస్తారా ? మరమ్మత్తుల సంగతి ఏంటి ? : జనసేన నాయకులు నలిశెట్టి శ్రీధర్



నెల్లూరు ( జనస్వరం ) : ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్, అనంతసాగరం మండల అధ్యక్షుడు మహబూబ్ మస్తాన్ తో కలసి సోమశిల జలాశయం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సోమశిల జలాశయం,నెల్లూరు జిల్లా ప్రజల పాలిట ఆధునిక దేవాలయం అని అన్నారు. సోమశిల,కండలేరు జలాశయాలు, నెల్లూరు, సంగం బ్యారేజ్ లు మరియు కనిగిరి, సర్వేపల్లి రిజర్వాయర్లు మొత్తం కలసి, మన జిల్లాలో షుమారు 180 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యానికి కారణభూతమైన జిల్లా వరప్రదాయని, ఈ సోమశిల జలాశయం. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఈ జలాశయం, గత ఏడాది నవంబర్ నెలలో వచ్చిన వరదల కారణంగా, జలాశయం ముందు భారీగా దెబ్బతిని 20 నుండి 30 అడుగుల లోతు గొయ్యలు పడిన విషయము మనకందరికీ తెలిసినదే. డ్యామ్ సేఫ్టీ కమిటీ ఈ ప్రాంతాన్నిసందర్శించి నివేదిక ఇవ్వటం కూడా జరిగింది. ఈ పనులను అత్యవసర పనులుగా భావించి మరమ్మత్తులు చేయని పక్షంలో, జలాశయానికి తీవ్రమైన నష్టం వాటిల్లే ప్రమాదం పొంచి ఉంది. మన రాష్ట్రం లోని నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాలలో సాగు తాగు నీటి అవసరాలు మాత్రమే కాకుండా, పక్క రాష్ట్రమైన తమిళనాడు తాగునీటి అవసరాలను తీరుస్తున్న అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టు ఇది. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఈ ప్రాజెక్టు దెబ్బతిని సుమారు ఏడు నెలలు గడుస్తున్నా ఎటువంటి మరమ్మతులు చేయకుండా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం, ఎంతో ఆశ్చర్యానికి గురి చేస్తోంది. మరియు రైతాంగం పట్ల వారికున్న చిత్తశుద్ధి కూడా ఈ విషయంలో తేటతెల్లమౌతుంది. గత వారంలో సోమశిల కు కొద్దిపాటి వరద ప్రవాహం మొదలైంది. సోమశిల జలాశయానికి పూర్తిస్థాయిలో వరదలు రావడానికి కేవలం మూడు నాలుగు నెలల కాలం మాత్రమే ఉంది. ఇప్పటికైనా సోమశిల డ్యామ్ లోని దెబ్బతిన్న ప్రాంతానికి మరమ్మతులు చేయని పక్షంలో, అటు సోమశిల జలాశయం ఇటు పెన్నా పరివాహక ప్రాంతం లోని నెల్లూరు నగరంతో సహా పలు గ్రామాలకు పెను ప్రమాదం పొంచి ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వీడి వెంటనే నిధులను కేటాయించి మరమ్మతులను పూర్తిచేయాలని, జిల్లా రైతాంగానికి ఆయువుపట్టు లాంటి ఈ ప్రాజెక్టును కాపాడాలని జనసేన పార్టీ డిమాండ్ చేస్తుంది.

## కోవిడ్ వ్యాక్సిన్ పై ప్రజలకు అవగాహన పెంచాలి : జనసేన నాయకులు రాహుల్ సాగర్



కర్నూలు ( జనస్వరం ) : కరోనా మహమ్మారిని ఎదుర్కోవడానికి రూపొందించిన వ్యాక్సిన్ పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ అధికార ప్రతినిధి రాహుల్ సాగర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాహుల్ సాగర్ మాట్లాడుతూ కోవిడ్ వ్యాక్సిన్ వచ్చి దాదాపు ఐదు నెలలు కావస్తున్నా ప్రజలు ఇంకా వ్యాక్సిన్ పట్ల సరైన అవగాహన లేక అపోహల్లో ఉంటూ వేసుకోడానికి ఆలోచిస్తున్నారని అన్నారు. కనుక రాష్ట్ర ప్రభుత్వం వ్యాక్సిన్ వల్ల వచ్చే ప్రయోజనాల వివరిస్తూ ప్రతి ఒక్కరు వ్యాక్సిన్ వేయించుకుని విధంగా అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాల్లో ప్రజలకు వాలంటీర్ల ద్వారా కరోనాకు వ్యాక్సిన్ తీసుకునేలా అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో షబ్బీర్, రషీద్, వెంకటేష్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## పాలకొండలో స్థానిక జర్నలిస్టులకు మాస్కులు, శానిటైజర్స్ పంచిన జనసేన నాయకులు



శ్రీకాకుళం ( జనస్వరం ) : పాలకొండలో జనసేన పార్టీ అధ్వర్యంలో స్థానిక విలేకరులకు మాస్కులు, సానిటైజర్స్, సబ్బులు పంపిణీ చేశారు. పాలకొండలో జనసేన పార్టీ పాలకొండ నియోజకవర్గ నాయకులు గర్భాన సత్తిబాబు గారి ఆధ్వర్యంలో కరోనా వ్యాప్తి చెందుతున్న సమయంలో మేమున్నాము అని ఎక్కడ ఏమి జరిగినా ముందుగా అధికారులకు తెలియపరచి ప్రజలను అప్రమత్తం చేయడంలో ముందున్న విలేఖర్లకుకి మాస్కులు శానిటైజర్స్ సబ్బులు ఇవ్వడం జరిగింది. జనసేన అధ్యక్షుడు శ్రీ పవ కళ్యాణ్ గారి జనసేవ కార్యక్రమం ద్వారా మేము ఈ కార్యక్రమం చేస్తున్నామని తెలిపారు. ఇలాగే నిరంతరంగా చేస్తుంటామని జనసేన నాయకులు చెప్పారు. ఈ కార్యక్రమంలో గొర్ల మన్మధ, పొట్నూరు రమేష్, గెంబలి సంతోష్ కుమార్, సతివాడ రమణ, గర్భపు నరేంద్ర, వాల్టేటి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కరోనా బాధితులతో చెలగాటం ఆడుతున్న ప్రైవేట్ ఆసుపత్రులు : నెల్లూరు జనసేన నాయకులు షానవాజ్



నెల్లూరు ( జనస్వరం ) : కరోన బాధితులకు సరైన వైద్యం అందించడం లేదని తన దృష్టికి రావడంతో పొగతోటలోని ఎయిమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వద్ద విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడుతున్న జనసేన పార్టీ నెల్లూరు జిల్లా మైనార్టి నాయకులు షానవాజ్ గారు. కరోన కష్ట, కాలంలో రోగులకు మంచి వైద్యం అందించాల్సి ఉంది పోయి పేదల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. డాక్టర్లు ప్రజలకు మంచి వైద్యం అందించడం విఫలమయ్యారన్నారు. దీంతో అమాయకులైన పేద ప్రజలు బలవుతున్నారు అన్నారు. అయితే ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులోని డాక్టర్లు కొందరు మాత్రం ప్రజలకు సేవ చేయడంలో అంకితమయ్యారని అన్నారు. అలాంటి డాక్టర్లకు తాను శిరసు వంచి నమస్కరిస్తున్నాను అన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు కళ్ళు తెరిచి జేబులు నింపుకుంటున్నా పొగతోటలోని ప్రైవేటు ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట స్థానిక జనసైనికులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన జనసైనికుడి కుటుంబానికి ఆత్మకూరు జనసేన పార్టీ తరుపున రూ. 15,000 ఆర్థిక సహాయం



నెల్లూరు ( జనస్వరం ) : ల్లూరు జిల్లా, ఆత్మకూరు నియోజకవర్గం, సంగం మండలం దువ్వూరు గ్రామం చెందిన జనసైనికులు గంగపట్నం శ్రీనివాసులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన సంగతి తెలిసినదే. కీర్తిశేషులు శ్రీనివాసులు భార్య సుదీప గారికి, ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ తరపున 15 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ గారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరికి ఏం కష్టం వచ్చినా జనసేన పార్టీ అండగా ఉంటుందని అన్నారు. అలాగే ప్రస్తుత విపత్కర సమయంలో జనసైనికులు కూడా బయటకు రావొద్దని, అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దన్నారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా మాస్కులు ధరించాలని, అలాగే శానిటైజర్ కూడా నిత్యం వాడాలని సూచించారు.

జనస్వరం
అక్షరమే ఆయుధం
www. Janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తాపత్రిక (వార సంచిక) నందు మీ గళమైన వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటనలను మన వార్తాపత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా? మీ సమస్యలను మా పత్రిక నందు విన్నవించుకోవాలని అనుకుంటున్నారా? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ క్రింది వాటికి పంపించండి.

9642067900
janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తాప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము.

Phonepe/Googlepay

UPI id : janaswaram@ybl